# పాపముపై జయము

## పాఠము - 12

'నా జీవితములో నేను పాపమును ఏలాగు జయించగలను?'

ఒక గొప్ప దైవజనుడు పాపముతో పోరాటమును ఈలాగు వర్ణించాడు 'ఒక రక్షించడిన వ్యక్తి పాపముతో పోరాటము చేయనారంభించినపుడు, అతడు ఒక భీకరమైన పోరాటమును ఆరంభించినాడు. ఈ భీకరమైన పోరాటము ముందు రెండవ ప్రపంచ యుద్ధము సండేస్కూలు పిల్లల ఆటలవంటిదిగా కనబడును.'

ఈ సత్యమును క్రొత్తగా జన్మించిన క్రైస్తవుడు ఆరంభ దినములలో అంతగా గ్రహించలేడు గాని, అతడు విశ్వాసముతో ఎదుగుచుండగా ఈ భీకరత్వమును గ్రహించగలుగుతాడు.

మనము మొదటి పాఠములో క్లుప్తముగా చూచిన రీతిగా, నీవు క్రీస్తుని రక్షకునిగా అంగీకరించిన తరువాత, ఇద్దరు పురుషులుగా, అనగా రెండు భిన్న స్వభావములు గల వ్యక్తిగా నీవుండెదవు. నీ 'పాత పురుషుడు' అనగా ఆదామును పోలిన పాపస్వభావము కలిగిన ఒకరు, మరియు 'నూతన పురుషుడు' అనగా యేసుక్రీస్తును కలిగిన దేవుని స్వభావము కలిగిన మరియొకరు. పాపస్వభావము కలిగిన పాతపురుషుని ఏవిధముగా పోరాడి జయించవలెననునది ఈ పాఠము నందు వివరించబడినది.

1. 'పాపము' అనగా ఏమి?
   (అ) పాపమనగా దేవుని ఆజ్ఞను అతిక్రమించుట Iయోహాను 3:4
   (ఆ) ప్రతివిధమైన అవినీతి పాపము Iయోహాను 5:17
   (ఇ) విశ్వాసము లేకుండ చేయు ప్రతి పని పాపము రోమ 14:23
2. నేను ఎందుకు పాపము చేయుచున్నాను.
   (అ) నీవు ఆదాముకున్న పాపస్వభావమును వారసత్వముగా పొందియున్నావు కనుక పాపము చేయుచున్నావు. రోమ 5:12, Iకొరింధి 15:45-49

(ఆ) నీ పాత పాపస్వభావము, నిన్ను పాపము లోనికి లాగుచున్నది గనుక పాపము చేయుచున్నావు. యాకోబు 1:13-14, రోమా 7:14-25

(ఇ) 1యోహాను 2:15-16 లో చెప్పబడిన విధముగా, నీ జీవితములో ముఖ్యమైన మూడు విషయములలో కలుగు శోధనలవలన పాపము చేయుచున్నావు.

యేసుక్రీస్తు కూడ ఈ మూడు విషయములలో శోధింపబడినాడు కాని పాపము చేయలేదు. హెబ్రి 4:15 (మరియు, ఆదికాండము 3:1-6, మత్తయి 4:1-11కూడ గమనించుము) లో చెప్పబడినట్లుగా పాపరహితుడుగా వున్నాడు.

1. *శరీరాశ* - ఆ పండును చూచి 'ఆహారమునకు మంచిది' అని తలంచినపుడు, హవ్వ ఈ విషయమై ఆదికాండము 3:16 లో శోధింపబడినది. ఈ రాళ్ళను రొట్టెలుగా చేయుమని సాతాను అనినప్పుడు, యేసు కూడా ఈ విషయమై మత్తయి 4:3 లో శోధింపబడినాడు.
2. *నేత్రాశ* - ఆ పండును చూచి 'కన్నులకు అందమైనది' అని తలంచినపుడు, హవ్వ ఈ విషయమై శోధింపబడినది. ఈ లోక రాజ్యములను, వాటి మహిమను చూపి, తన్ను ఆరాధించినచో వాటిని నీకిత్తునని సాతాను అనినప్పుడు, యేసు కూడా ఈ విషయమై శోధింపబడినాడు.
3. *జీవపు డంబము* - ఆ పండు 'వివేకమిచ్చు రమ్యమైనది' గనుక కోరతగినది, అని తలంచినపుడు హవ్వ ఈ విషయమై శోధింపబడినది. ఈ కొండ మీద నుండి దుమికినచో దేవదూతలు నిన్ను కాపాడుదురు అని సాతాను శోధించినపుడు యేసు ఈ శోధనను జయించినాడు.

**III** నా పాపమును దేవుడు ఏవిధముగా దృష్ఠించును?

(అ) దేవుడు నీ పాపమునకు కల్వరినందు తీర్పు తీర్చినాడు. IIకొరింధి 5:21

(ఆ) నీవు పాపములో కొనసాగుచున్నచో, తండ్రి తన కుమారుని శిక్షించు రీతిగా దేవుడు నిన్ను శిక్షించును. హెబ్రి 12:5-11

(ఇ) నీవు విత్తిన విధముగానే నీవు కోత కోయుటకు దేవుడు నీకు అనుమతి నిచ్చినాడు. గలతి 6:7-8

(ఈ) ఒప్పుకొనని పాపము, నీకు దేవునితో వున్న సంబంధమును భంగము చేయును యెషయ 59:1,2

1) దేవుని సమాధానము, సంతోషము లేకుండుట నీవు గమనించెదవు.
2) కీర్తన 51:1-2,10,12
3) నీ ప్రార్ధనలకు జవాబు ఉండదు. కీర్తన 66:18

**IV** నేను పాపమును జయించుటకు ఏమి చేయువలెను?

(అ) నీవు పాపము చేయుటకు నీవే కారణము. ఇతరులు కాదు. నీ పాపమునకు నీదే బాధ్యత అని ఒపుకొనవలెను, నీవు పాపము చేయుటలో నీ బాధ్యతను అంగీకరించువరకు నీవు దేనిని సరిదిద్దుకొనలేవు. సామెతలు 28:13.

(ఆ) పాపయుక్తమైన తలంపులు నీ మనస్సును, నీ ఆలోచనలను ఆక్రమించనీయవద్దు. IIకొరింధి 10:5, ఫిలిప్పి 4:8

(ఇ) శరీరావసరముల విషయమై చింతపడవద్దు. రోమ 13:14

(ఈ) నీవు యేసుక్రీస్తు నందు మృతినొందితినని గ్రహించు. మృతినొందినవాడు పాపము చేయడు. రోమ 6:6-13, కొలస్సి 3:1-10

(ఉ) నీ పాపమునకు నీవే తీర్పు తీర్చుకొనవలెను. నీవు చేసిన తప్పిదము ఏదైనను అది దేవుని దృష్ఠిలో పాపమని గ్రహించవలెను. Iకొరింధి 11:31-32

(ఊ) దేవుని దగ్గర నీ పాపమును ఒప్పుకొనుము. I యోహాను 1:9

(ఎ) పాపమును ఎదిరించుటకు దేవుని వాక్యమును నీ హృదయములో ఉంచుకొనుము. కీర్తన 119:9-11

1. శోధనను జయించుటకు దేవుని వాక్యము దారి చూపును. Iకొరింధి 10:13
2. ఆ జయించు మార్గము కీర్తన 119:9-11నందున్నది. అది దేవుని వాక్యము.
3. యేసుక్రీస్తు దేవుని వాక్యముతో శోధనను జయించినాడు. మత్తయి 4:1-11
4. దేవుని వాక్యమును హృదయములో భద్రపరచుకొని, నీ నిజ జీవితములో, దేవుని వాక్యబలమును ఆశ్రయించుట ద్వారా మాత్రమే, నీవు నీ జీవితములో పాపమును జయింపగలవు.

(ఏ) దేవుని వాగ్ధానములు నిన్ను పవిత్రునిగాచేసి, నీ పక్షమున పోరాడునని రూఢిగా నమ్మవలెను. IIకొరింధి 7:1, హెబ్రీ 4:15-16

(ఐ) పరిశుద్ధాత్మ శక్తితో కొనసాగవలెను. గలతి 5:16-25, రోమా 8:1-18

**V** ప్రాధమిక ప్రశ్నలు

(అ) పాపయుక్తమైన ఈ లోక ప్రభావమునుండి నన్ను నేనెట్లు కాపాడుకొనగలను?

1. పాపపు పనులకు దూరముగా ఉండవలెను. అయితే ప్రజలందరితో కలిసి జీవించుచు నశించినవారిని, అనగా సువార్త సత్యమునకు లోబడని వారిని రక్షణ మార్గము వైపునకు నడిపించుటకు ప్రయత్నించవలెను, కాని పాపకార్యములలో పాలుపొందరాదు. ఎఫెసి 5:5-12
2. ఈ లోక పద్దతులను విడచి యేసుక్రీస్తును వెంబడింపవలెను. IIకొరింధి 6:14-18, యాకోబు 4:4.
3. ఈ లోక మార్గములను 'విడుచుట' అనగా లోకమునకు

వేరుగా ఉండుట మంచిదే కాని, లోకమునకు వేరుగా నుండుట మాత్రమేగాక, సువార్త కొరకు ప్రత్యేకముగా నుండవలెను. రోమా 1:1, తీతు 2:12, అ.కార్యములు 13:2

ముఖ్యమైన అంశములు

పేరు:

1. 'పాపము' అను మాటకు అర్ధము చెప్పు మూడు వివరణలను తెలియజేయుము.
2. మనము ఎందుకు పాపముతో పోరాడవలెను?
   అ, ఆ
3. నీ స్వంత మాటలలో దేవుని వాక్యము బైబిలు గ్రంధము రోమా 7:14-25 నందు ఏమి బోధించుచున్నది వివరించుము.
4. పాపమంత మూడు కారణములలో (హృదయ వైఖరులు) ఒకదానినిబట్టి మొదలగుచున్నది. యోహాను 2:16 లో చెప్పబడిన ఆ మూడు కారణములను వివరించుము.
   అ, ఆ, ఇ.
5. ఈ మూడు కారణములను బట్టి, ఆదికాండము 3:6 లో హవ్వ ఏ విధముగా పాపము చేసినది - జతపరచుము.
6. సాతాను ఆ మూడు కారణములతో యేసును

ఏ విధముగా శోధించినాడో మత్తయి 4:3-12 ప్రకారము జతచేయుము.

7. దేవుడు నాలుగు విధములుగా నీ పాపమును దృష్టించుచున్నాడు, వాటిని వ్రాయుము.
8. నీ పాపమునకు ఎందుకు నీవే బాధ్యత వహించవలెను?
9. ఈ క్రింద ఇవ్వబడిన వాక్యములలో చెప్పబడిన నీతిని క్లుప్తముగా వివరించువలెను.
   (అ) రోమా 13:14
   (ఆ) Iకొరింధి 11:3-12
   (ఇ) Iయోహాను 1:9
   (ఈ) IIకొరింధి 7:1
10. యేసుక్రీస్తు వాక్యమును వల్లించుట ద్వారా శోధనను జయించినాడు (మత్తయి 4:3-11). ఈ క్రింద ఇవ్వబడిన బైబిలు వాక్యములు ఈ విషయమై ఏమి బోధించుచున్నవి.
    (అ) Iకొరింధి 10:13
    (ఆ) కీర్తన 119:11
11. పాపలోకపు ప్రభావము నీమీద పడకుండ నిన్ను కాపాడుకొనుటకు సహాయము చేయు మూడు పద్ధతులను వివరించుము.
12. ఈ పాఠము యొక్క సారాంశమును క్లుప్తముగా వివరించుము.

ముఖ్యమైన కంఠత వాక్యములు (పేజి వెనుక వ్రాయుము) కీర్తనలు 119:11, హెబ్రి 4:15, రోమా 6:11

అవును / కాదు ప్రశ్నలు

1. 'పెద్ద పాపములు' మరియు 'చిన్న పాపములు' కలవు.

2. ఎవరో నిన్ను బలవంతము చేసినారు గనుక నీవు కొన్నిసార్లు పాపము చేయవలసివచ్చును.
3. మనము మన పాపములను ఇతరుల యొద్ద ఒప్పుకొనిన యెడల మన పాపములు క్షమించబడును.
4. నేను ఎక్కువ పాపము చేసినచో నా రక్షణ కోల్పోవుదును. (దీనికి 'అవును' అని నీ సమాధానమైనచో నీ వివరణకు వాక్యమును ఉదహరించుము).

ఈ పాఠమును గురించి గాని, వేరే పాఠమును గురించి గాని ఏదైన సందేహమున్నచో తెలుపవలసినది.